ప్రజాశక్తి

శనివారం 18 జనవరి 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

ష్...గప్‌చుప్ !

- చల్లపల్లిలో జోరుగా సింగిల్ నెంబర్ లాటరీ
- రూపాయికి రూ.72తో ఆశ పెడుతున్న జూదరులు
- అప్పులపాలవుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి నియోజకవర్గంలో సింగిల్ నెంబర్ లాటరీ జోరుగా సాగుతోంది. బెట్టింగ్‌ల కింద కాయకష్టం చేసుకునే పేద, మధ్యతరగతి వ్యక్తుల కష్టార్జితాన్ని నిర్వాహకులు దోచుకుంటున్నారు. నిర్వాహకులకు పోలీసుల అండదండలు లేనిదే ఇది కొనసాగదని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. సింగిల్ నెంబర్ లాటరీ జోరుగా సాగుతుండటంతో అత్యాశకు వెళ్లి బడుగులు బలవుతున్నారు. కొందరు బుకీలు గ్రామాలు, ప్రాంతాలు వారీగా ఏజెంట్లను నియమించుకుని గుట్టుగా జూదం ఆడిస్తున్నారు. పేదలు, రోజువారీ కూలీలు ఆటకు బానిసలై అప్పుల పాలవుతుండగా ఆటను ఆడిస్తున్న నిర్వాహకులు రూ.లక్షలు గడిస్తున్నారు. చల్లపల్లి మండల కేంద్రంగా ప్రారంభమైన ఈ జూదం క్రమేపి నియోజకవర్గంలోని పలు మండలాలకు



విస్తరించి మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతుంది. పట్టణాల్లో తోపుడు బండ్లు, చిన్న వ్యాపారస్తులు, అసంఘటిత కార్మికులు, మహిళలు సైతం జూదానికి బానిసలుగా మారి బతుకులను బుగ్గిపాలు చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు, గృహిణులు ఈ జూదానికి అలవాటు పడి అప్పుల పాలవుతున్నారు. పని చేయగా వచ్చిన సంపాదనలె సగం జూదానికే ఖర్చు పెడుతున్నారు. ఒక రూపాయికి 72 రూపాయలు వస్తాయని నిర్వాహకులు విస్తృతంగా ప్రచారం చేయడంతో ఎక్కువ మంది ఈ ఆటకు బానిసలవుతున్నారు. పోతే రూపాయి వస్తే 72 రూపాయలు అని ఆశతో ఈ జూదంపై మొగ్గు చూపుతున్నారు. కొంతమంది యువకులు పని చేయకపోగా ఈ జూదం మత్తులో కొట్టుమిట్టాడుతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న ఈ సింగిల్ నెంబర్ లాటరీ జూదంలో రక్తాన్ని ధారబోసి సంపాదించుకున్న డబ్బును కార్మికులు పోగొట్టుకుంటున్నారు. మారుమూల గ్రామాలు మొదలు మండల కేంద్రాల వరకు సింగిల్ నెంబర్ జూదం జరుగుతున్నా పోలీసు శాఖ కన్నెత్తి కూడా చూడకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల కొద్దికాలం విరామం అనంతరం అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో యథేచ్ఛగా కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

అత్యాశతోనే ఎక్కువ మంది జూదం ఆడటంతో అమాయకుల కష్టార్జితం లాటరీ నిర్వాహకులకు లాభాలను తెచ్చి పెడుతుంది. ప్రధాన నిర్వాహకులు అజ్ఞాతంలో ఉండి ఆర్థికంగా చితికిపోయిన వ్యక్తులను మధ్యవర్తులుగా నియమించుకుని కొందరికి కమీషన్ రూపంలోనూ, కొందరికి రోజువారీ నగదు చెల్లిస్తూ యథేచ్ఛగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ సింగల్ నంబర్ ఆటల నిర్వాహకులకు కొంతమంది పోలీసు సిబ్బంది సహకారం అందిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సింగల్ నంబర్ లాటరీ నిర్వహణపై స్థానికులు శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్‌కు ఫిర్యాదు చేయడంతో కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ఏదిఏమైనా సింగిల్ నెంబర్ లాటరీతో పలు కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి.



పలు శాఖల అధికారులతో సమీక్షిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై దృష్టి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో మరింత అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడకం తగ్గించి పచ్చిరొట్టె ఎరువులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 131 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉండగా కేవలం 69 సంఘాలను మాత్రమే ఎరువులు పురుగు మందులను విక్రయిస్తున్నాయని మిగిలిన వాటిలో విక్రయాలు నిర్వహించి రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన వరి, మినుము, మొక్కజొన్న వంటి విత్తనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. మామిడి, జామ, నిమ్మ, సపోటా వంటి ఫలసాయపు పంటలను చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. కాంట్రాక్ట్ ఫార్మింగ్ పద్ధతి అమలుపై అవకాశాలను పరిశీలించాలన్నారు. పశుగణన కార్యక్రమాన్ని ఫిబ్రవరి మాసంతరంలోగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.యం.ఎఫ్ విజయకుమారి, ఉద్యాన శాఖ బాలాజీ కుమార్, పశు సంవర్ధక శాఖ (మిగతా 2లో)



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి శివనాథ్

కుటీర పరిశ్రమలతో స్వయం ఉపాధి

- ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి-విజయవాడ

డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో కుటీర పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్వయం ఉపాధి సాధించవచ్చుని, తద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి పెంచుకోవచ్చని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఎంపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ జిల్లాలోని అన్ని మండలాల డ్వాక్రా సంఘాల సమైక్య అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ సిఎం ఆదేశానుసారం ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త తయారు కావాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దాన్ని సాధించడానికి జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ ద్వారా కుటీర పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన పెంపొందించడానికి డ్వాక్రా సంఘాల సమైక్య అధ్యక్షులను రెండో సారి హైదరాబాద్ పంపిస్తున్నామన్నారు. ఎన్ఐఆర్‌డి నిర్వహిస్తున్న కుటీర పరిశ్రమలను అవగాహన చేసుకుని వారి మండలాల్లో అధ్యయనం చేసి ప్రతి కుటుంబంలో వ్యాపారవేత్తలను తయారు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు కందుల కల్పన, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు జీవీ నరసింహారావు, సొంగ సంజయ్ వర్మ, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై దాడి

6లో

ప్రమాదకరంగా పడవ ప్రయాణాలు

8లో

హైవేలపై హెల్మెట్ తప్పనిసరి

రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

వార్త 5లో



యువత క్రీడల్లోనూ రాణించాలి



ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న బాబూరావు

పట్టణ పౌర సమాఖ్య రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు

పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం

వార్త 4లో

ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

• రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయండి • ఎన్‌టిఆర్ జిల్లా ఉప రవాణా అధికారి మోహన్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, రహదారి భద్రతా మాసోత్సవాల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా ఉప రవాణాశాఖ అధికారి ఎ.మోహన్ తెలిపారు. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణపై నగరంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతా పట్ల ప్రజలలో పూర్తి అవగాహన కల్పించడంతో పాటు మోటర్ వాహనాల చట్టాల గురించి వివరించేలా జిల్లాలో నెల రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రమాదాల నివారణకు రవాణా శాఖ ఆధ్వర్యంలో పోలీస్, వైద్య ఆరోగ్య, ఆర్‌అండ్‌బి, జాతీయ రహదారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సహకారంతో అనేక కార్యక్రమాలను చేపట్టడం ద్వారా కొంత మేరకు ప్రమదాలను నివారించగలుగుతున్నామన్నారు. పూర్తి స్థాయిలో ప్రమాదాలను ఆరికటేందుకు ప్రజలలో అవగాహన కల్పించడం కీలకమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సీట్ బెల్ట్ హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేశామన్నారు. ట్రాఫిక్ నిబంధలను పాటించని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటున్నామన్నారు, లారీ బస్సు డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో గత ఏడాది 1343 రోడు ప్రమాదాలు సంభవించగా 431 మంది మరణించడం జరిగిందని 1159 మంది క్షతగాత్రులయారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం డ్రైవింగ్ సమయంలో ఫోన్ మాట్లాడటం రోడ్డు ప్రమాదాలకు అధిక కారణాలు అయ్యాయన్నారు.



పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ లకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేస్తున్నప్పటికి ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరాలు అవగాహన సదస్సులు, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాలు. పాఠశాలలో సదస్సులు నిర్వహించడంతో పాటు ప్రమాదాలకు గల కారణాలను తెలియజేస్తూ రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించి విద్యార్థులను చైతన్య వంతులను చేస్తున్నామన్నారు. వాహన దారులు చేసిన చిన్న చిన్న తపిదాల వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణాంగా వారి జీవితాలతో పాటు కుటుంబ సభ్యులు, ప్రాయాణీకుల జీవితాలు చిన్నాబిన్నమైన సంఘటనలను కళ్ళకు కట్టినట్టు తెలియజేస్తూ రూపొందించిన లగు చిత్రాలు, చాయ చిత్రాలు ప్రదర్శించడం ద్వారా డ్రైవర్ల ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చేందుకు మాసోత్సవాల ఎంతో దోహదపడుతాయన్నారు. జిల్లా యంత్రాంగం సహకారంతో పోలీస్, వైద్య ఆరోగ్య , ట్రాన్స్ పోర్ట్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, మోటర్ వాహనాల డీలర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రైవెట్ డ్రైవింగ్ శిక్షణా కళాశాల యాజమాన్యం భాగస్వామ్యంతో భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కషి చేస్తున్నట్లు మోహన్ తెలిపారు. అనంతరం రహదారి భద్రతా గుడ్ సమరిటన్ పై రూపొందించిన పోస్టర్లను రవాణా అధికారులు విడుదల చేశారు. ఈ సమావేశంలో రవాణాశాఖ అధికారులు ఆర్. ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, కె.శివరాం గౌడ్, సత్యన్నారాయణ, అబ్దుల్ సత్తార్, రవాణా ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం.రాజుబాబు, వీడు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వాసు పాల్గొన్నారు.

ప్రతిరోజు చెత్త సేకరించాలి

ప్రజాశక్తి-విజయవాడ: చెత్త సేకరణలో ఎటువంటి లోపం లేకుండా ఉండాలని, ప్రతిరోజు నిత్యం వ్యర్థ సేకరణ కచ్చితంగా జరుగుతుండాలని, విజయవాడ నగర పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 21వ డివిజన్ కృష్ణలంకలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు నిత్యం వ్యర్థ సేకరణ జరగాలన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ పరిశీలించారు.

మొదటిపేజీ తరువాయి

సుస్థిరాబివృద్ధి లక్ష్యాల సాధనపై దృష్టి

దివాకర్ బాబు, మార్క్ ఫెర్డ్ అధికారి కె. నాగమల్లిక, మార్కెటింగ్ అధికారి మంగమ్మ , కో-ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, మత్స్య శాఖ అధికారి చక్రాణి తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో రక్తహీనత, మాతాశిశుమరణాల నివారణపై దృషి

వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మహిళలు, బాలికల్లో రక్తహీనత నివారణ, మతాశిశు మరణాల కట్టడికి కృషి చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై శుక్రవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి 10 నుండి 19 సంవత్సరాల వయసులోపు బాలికలు, 15 నుండి 49 సంవత్సరాల్లోపు మహిళలకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి రక్తహీనతను గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత కలిగిన వారికి అవసరమైన ఐరన్ టాబ్లెట్స్, ఇంజక్షన్‌లను పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రతి మూడో శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి ఆసుపత్రులు ప్రాంగణాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డియంహెచ్‌వో యం. సుహాసిని, డిసిహెచ్ఎస్ డిసికె నాయక్, ఎన్‌టిఆర్ ఆరోగ్య ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ జె.సుమన్, మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపివోలు జి.మంగమ్మ, కె.నాగమణి, లక్ష్మీ బార్గవి, భాగ్యరేణుక, సత్యవతి, పుష్పవతి పాల్గొన్నారు.

కోర్టు సమను
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.335/2023

పోకల కృపారావు ....వాది
మరియు
గుంజి ప్రసాద్ .....ప్రతివాది
టు :
గుంజి ప్రసాద్ s/o రాములు,
డోర్ నెం. 15-151-1, రాజుపేట, తిరువూరు నగర పంచాయితీ, యన్ టి ఆర్ జిల్లా. ...(ప్రతివాది)

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా- పై నెంబరు గల దావాను వాది మీపై దాఖలు చేయుట జరిగినది. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ మీపై అమలు జరిగియుండలేదు. సదరు దావా ది.29-01-2025వ తేదీకు సమన్లు అమలు నిమిత్తం వాయిదా దయ చేయించియున్నారు. కావున మీరు సదరు పై తేదీన శ్రీ కోర్టు వారి యెదుట స్వయముగాగానీ, అడ్వకేటు గారి ద్వారాగానీ ఉదయం 10-30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలను తెలియజేసుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.

వాయిదా తేదీ: 29-01-2025
తిరువూరు
ది.16-01-2025

పల్లెపాటి శ్రీనివాసరావు
అడ్వకేట్, తిరువూరు,
యన్‌టిఆర్ జిల్లా- 521235,
సెల్ నెం. 9948036128

IN THE COURT OF THE XVI ADDI-TIOANL DISTRICT AND SESSIONS JUDGE: NANDIGAMA
(Under Hindu Minority and Guardianship Act, 1956)
G.W.O.P.NO. 77 OF 2024
(In the matter of sale of immovable property of the MINOR PARITALA NAGA GOPI CHAND., S/o. Paritala Saidulu, aged about 14 years.)

Between:
Paritala Poojitha. ....PETITIONER.
And
-NIL-. ....RESPONDENT.

పైన తెలియ చేసిన శ్రీ కోర్టు నందు మా క్లయింట్ జగ్గయ్యపేట మండలం, బోడవాడ గ్రామ వాస్తవ్యులు అయిన పరిటాల పూజిత భర్త సైదులు, అను వారు వారి కుమారుడు, మైనర్ అయిన నాగ గోపి చంద్ పేరున గల దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తి ను అమ్ముటకు గాను పర్మిషను కొరకు, పై నెంబరు గల పిటిషన్ దాఖలు చేసుకొని యున్నారు. సదరు దిగువ షెడ్యూల్ అమ్ముటకు మీకు ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల ది 28-01-2025 వ తేదినకు ఆక్షేపణలు వున్న వారు స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు శ్రీకోర్టు వారికి తెలియ చేసుకోనగలరు. లేని యెడల ఆక్షేపణలు వున్న వారి పరోక్షమందు తీర్మానము చేయబడును

షెడ్యూల్

An extent of Ac. 1.19 cents out of Ac. 3.28 12 cents of agricultural dry landed property in S.No. 71/4 situated at Budawada Village, Budawada Gram Panchayat Limits, Jaggaiahpeta Mandal, Jaggaiapeta Sub-Registrer, N.T.R. District, within the jurisdiction of this Honourable XVI Additional District and Sessions Judge Court at Nandigama, being bounded by:
EAST: Property of Paritala Venkaiah.
SOUTH: Road (JP Cement factory).
WEST: JP Cement factory.
NORTH: Property of Patapanchula Mahalakshmaiah.

శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో

షేక్ కరీముల్లా,
Nandigama : **న్యాయవాది, నందిగామ.**
Date:11.01.2025 **సెల్ : 9949119011**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

ఇబ్రహీంపట్నం శాఖ
వి.టి.పి.యస్ మెయిన్ రోడ్, సెక్యూరిటి కాలని ఎదురుగా, ఇబ్రహీంపట్నం, యన్.టి.ఆర్ జిల్లా - 521456
Email- ubin0810274@unionbankofindia.bank

డిమాండ్ నోటీస్

13(2) ఆఫ్‌సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : **1.** శ్రీ పాముల కృష్ణ (దరఖాస్తుదారు), తండ్రి: వెంకటేశ్వరరావు, **2.** శ్రీమతి పాముల సలోమి (గ్యారంటర్), భర్త: కృష్ణ, 32-152, మసీద్ రోడ్, నందనం అపార్ట్‌మెంట్ దగ్గర, ఇబ్రహీంపట్నం వెస్ట్, ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం మండలం, యన్.టి.ఆర్ జిల్లా-521456

1) ఋణ స్వభావం - **102731100000803 (SOD)**, తేది. **26-12-2024** నాటికి బకాయి మొత్తము రూ. **26,48,322/-**, డిమాండ్ నోటిసు తేది. **03-01-2025**, రుణ మంజూరు - రూ.**24,00,000/-**
2) ఋణ స్వభావం - **102730100167506 (PTL)**, తేది. **26-12-2024** నాటికి బకాయి మొత్తము రూ. **29,62,773.22** పై, డిమాండ్ నోటిసు తేది. **03-01-2025**, రుణ మంజూరు - రూ.**26,90,000/-**

స్థిరాస్తి వివరములు: యన్.టి.ఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం గ్రామం, డోర్ నెం. 32-152లో ఆర్.యస్ నెం.103/4, రీ-సబ్ డివైడెడ్- 103/4బీ1లో మొత్తం 484 చ॥గ॥ల లేదా 404.686 చ॥మీ॥ల స్థలం శ్రీ పాముల కృష్ణ గారికి చెందినది. సేల్‌డీడ్ నెం.2362/2007. దీనికి సరిహద్దులు **తూర్పు** : డిల్లీ వెంకటేశ్వరరావు గారి స్థలం - 66అ॥, **దక్షిణం:** కాకుమాను సుబ్బారావు గారి స్థలం - 66అ॥, **పడమర** : బజారులో భాగం, కోగంటి కృష్ణారావు గారి భాగం - 66అ॥, **ఉత్తరం** : షేక్ అక్బర్ గారి స్థలం - 66అ॥,.

అమ్మ / అయ్యా.

విషయం: మీరు ఇబ్రహీంపట్నం శాఖ నుండి పొందిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా **ఇబ్రహీంపట్నం** శాఖ వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **ది. 20-11-2024** తేదిన నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతాను ఎన్.పి.ఏ (నిరర్థక ఆస్థి) అయ్యింది.
సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఏసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్సె, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేది వరకు జేబు ఖర్చులతో సహ ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెబ్ట్స్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరిత్య వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 03-01-2025 — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : ఇబ్రహీంపట్నం — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

ఇబ్రహీంపట్నం శాఖ
వి.టి.పి.యస్ మెయిన్ రోడ్, సెక్యూరిటి కాలని ఎదురుగా, ఇబ్రహీంపట్నం, యన్.టి.ఆర్ జిల్లా - 521456
Email- ubin0810274@unionbankofindia.bank

డిమాండ్ నోటీస్

13(2) ఆఫ్‌సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : **1.** శ్రీ నడకుడిటి నాగరాజు (దరఖాస్తుదారు), తండ్రి: గోపాలరావు, డి.నెం. 14-91/2, దుర్గా కాలని, ఫెర్రి రోడ్, ఇబ్రహీంపట్నం, యన్.టి.ఆర్.జిల్లా, ఏపి-521456. **2.** శ్రీ లక్ష్మణరావు సైకం (సహ-రుణగ్రహీత), తండ్రి: కోటేశ్వరరావు, డి.నెం. 14-100, ముగ్గు సుభాని బజార్ రోడ్, దుర్గా కాలని, ఫెర్రి రోడ్, ఇబ్రహీంపట్నం, యన్.టి.ఆర్.జిల్లా, ఏపి-521456

1) ఋణ స్వభావం - **102730100184105-(ABPTL)**, తేది. **02-01-2025** నాటికి బకాయి మొత్తము రూ. **26,12,685.64**పై, డిమాండ్ నోటిసు తేది. **03-01-2025**, రుణ మంజూరు - రూ.**22,00,000/-**
2) ఋణ స్వభావం - **102730100185335-(PSEEI)**, తేది. **02-01-2025** నాటికి బకాయి మొత్తము రూ. **8,16,562.85** పై, డిమాండ్ నోటిసు తేది. **03-01-2025**, రుణ మంజూరు - రూ.**7,50,000/-**
3) ఋణ స్వభావం - **102730100188679-(PTL)**, తేది. **02-01-2025** నాటికి బకాయి మొత్తము రూ. **1377.48**పై, డిమాండ్ నోటిసు తేది. **03-01-2025**, రుణ మంజూరు - రూ.**53,000/-**

స్థిరాస్తి వివరములు: యన్.టి.ఆర్ జిల్లా, ఫెర్రి రోడ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ దగ్గర, దుర్గా కాలని ముగ్గు సుభాని బజార్ రోడ్, డోర్ నెం. 14-91/2 (అసలైనది), డోర్ నెం.15-54 (ట్యాక్స్ రిసిప్ట్‌లో ఉన్నది)లో ఆర్.యస్ నెం.207/3ఎ, మొత్తం 338.80 చ॥గ॥ల రెసిడెన్షియల్ భవనం. దీనికి సరిహద్దులు **తూర్పు** : శ్రీ కుందేటి బాబురావు గారి ఆస్తి, **దక్షిణం:** రోడ్డు, **పడమర** : శ్రీమతి ఒడుగు దేవి గారి ఆస్తి, **ఉత్తరం** : గుంటూరు సుబ్బయ్య గారి ఆస్తి.

అమ్మ / అయ్యా.

విషయం: మీరు ఇబ్రహీంపట్నం శాఖ నుండి పొందిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా **ఇబ్రహీంపట్నం** శాఖ వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **ది. 29-07-2024** తేదిన నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతాను ఎన్.పి.ఏ (నిరర్థక ఆస్థి) అయ్యింది.
సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఏసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్సె, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేది వరకు జేబు ఖర్చులతో సహ ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెబ్ట్స్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరిత్య వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 03-01-2025 — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : ఇబ్రహీంపట్నం — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

రేపు బండి ఆదిశేషు సంస్మరణ సభ

ప్రజాశక్తి-మోపిదేవి : సిపిఎం దివి డివిజన్ నాయకులు, మోపిదేవి మండల పార్టీ కార్యదర్శి బండి ఆదిశేషు సంస్మరణ సభ ఈనెల 19వ తేదీ మోపిదేవిలో నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. దివిసీమ లోని కోడూరులో జన్మించిన బండి ఆదిశేషు తుది శ్వాస మోపిదేవిలో విడిచినట్లు తెలిపారు. 2005 నుండి పూర్తి కాలం కార్యకర్తగా పార్టీ ఎక్కడ కేటాయించితే అక్కడ పని చేస్తూ కోడూరు, నాగాయ లంక, అవనిగడ్డ, మోపిదేవి మండలాలలో పేద వర్గాల ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ధన్యజీవి కామ్రేడ్ బండి ఆదిశేషు అన్నారు

సిపిఎం సభ్యులు జోజి మృతి



ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని తేలప్రోలు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు జంపన జోజి(74) మృతిచెందారు. ఈ నెల 11వ తేదీన రోడ్డు ప్రమాదానికి గురై విజయవాడ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందారు. జోజి మృతదేహానికి తేలప్రోలులో ఆయన ఇంటి వద్ద కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరావు, ఇతన నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళ్ళం మాట్లాడుతూ జంపన్న జోజి మృతి సిపిఎంకు తీరని లోటని అన్నారు. 1970 నుండి సిపిఎం సభ్యుడిగా కొనసాగుతూ పార్టీ నిర్వహించిన అనేక ప్రజా పోరాటాలలో కీలక భూమిక పోషించారన్నారు. సిపిఎం ఉంగుటూరు, గన్నవరం, బాపులపాడు మండల పార్టీ కార్యదర్శులు అజ్మీరా వెంకటేశ్వరరావు, బేత శ్రీనివాసరావు, మల్లంపల్లి ఆంజనేయులు, ఉంగుటూరు మండల పార్టీ నాయకులు సాంబశివరావు, శ్రీనివాసరావు, ప్రభాకరరావు, పార్టీ సభ్యులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.

ఆర్‌టిసి బస్సులో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఆర్‌టిసి బస్సులో వృద్ధుడు మృతిచెందిన సంఘటన మచిలీ పట్నంలో శుక్రవారం జరిగింది. గూడూరు మండలం పిండివారిపాలెం గ్రామానికి చెందిన సిరివెళ్ల వెంకటేశ్వరరావు (70) రెండు రోజుల క్రితం విజయవాడలో బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. మెడికల్ చెక్ అప్ నిమిత్తం శుక్రవారం ఉదయం మచిలీపట్నంలో ఆర్టీసీ నాన్‌స్టాప్ బస్సు ఎక్కారు. బస్సు కదలాగానే ఆయనకు స్ట్రోక్ వచ్చింది. దాంతో తాను కూర్చున్న సీటులోనే ఒరిగిపోయారు. వెంటనే తోటి ప్రయాణికులు స్పందించి సహాయం చేసే లోపే చనిపోయారు. బస్సులో వున్న ఒక వైద్యుడు సీఆర్పి చేసినా ఫలితం దక్కలేదు. ఈ ఘటన తోటి ప్రయాణికులను కలచివేసింది.

చోరీ కేసులో వ్యక్తికి మూడు నెలల జైలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పట్టణంలోని మాస్టర్ పెయింట్స్ షాపులో చోరీకి పాల్పడిన కేసులో దొంగకు మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ గన్నవరం కోర్టు న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. నాలుగు నెలల క్రితం ఈ చోరీ జరిగింది. కైకలూరు మండలం ఆటపాక గ్రామానికి చెందిన ఆరేపల్లి దుర్గారావు చోరీకి పాల్పడినట్లుగా పోలీసుల దర్యాప్తులో తేలింది. అతన్ని అప్పట్లో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచగా రిమాండ్ కు ఆదేశించారు. ఆ తర్వాత న్యాయ విచారణ జరిగింది. నేరం రుజువు కావడంతో మూడు నెలల కారాగార శిక్ష, రూ. 500 జరిమానా విధించారు. పైకేసులో గన్నవరం పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్, టి. మాధవి వాదనలు వినిపించారు .

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండలం ఎదురు మొండి గొల్ల మంద రోడ్డు నిర్మాణానికి రూ 13 కోట్ల 45 లక్షల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కష్ణానది వరదల ప్రభావానికి పూర్తిగా కోతకు గురైన ఎదురుమొండీ గొల్లమంద రోడ్డు సమస్యను ఇటీవల తాను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి సమస్యను వీడియో తీయించి ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి ప్రత్యే క చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించారని ఎమ్మెల్యే తెలిపారు.



50వ డివిజన్‌లో 'ఫ్రైడే డ్రైడే'

ప్రజాశక్తి - వన్‌టౌన్ :

ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా 50వ డివిజన్లోని గొల్లపాలెం గట్టు కొండప్రాంతంలో ఇంటింటికి ప్రజారోగ్య సిబ్బంది మలేరియా, దోమలు ఉత్పత్తి అంశాలపై పరిశీలించారు. శుక్రవారం ప్రజారోగ్య సిబ్బంది, కార్పొరేటర్ బోయి సత్యబాబు, పలు ఆరోగ్య జాగ్రత్తలపై ప్రజలకు తెలిపి లార్వాను కొన్ని ప్రాంతాల్లో నాశనం చేశారు. నీటి నిల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని నిల్వ నీరు లేకుండా ప్రతి ఇంటి పరిసరాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్పొరేటర్ సత్యబాబు మాట్లాడుతూ 50 డివిజన్ పిహెచ్ సెంటర్ డివిజన్‌లో ఉన్న షేక్ రాజ్ ఆసుపత్రి పిహెచ్ సెంటర్ బదులుగా దూరంగా ఉన్న నైజం గేటు వద్ద పిహెచ్ సెంటర్ మ్యాపింగ్ చేయడం వల్ల డివిజన్ ప్రజలు వైద్య సేవలకు దూరం అవుతున్నారని తెలిపారు. జిల్లా వైద్యాధికారి వెంటనే షేక్ రాజా ఆసుపత్రిలో ఉన్న సిహెచ్‌సిలో 50వ డివిజన్‌ను మ్యాపింగ్ చేసి డివిజన్ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పిహెచ్‌సిలో డాక్టర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

అంబేద్కర్ స్మృతివనంలో డ్వాక్రా బజారును తొలగించాలి

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతివనంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా బజార్‌ను వెంటనే తొలగించాలని మూమెంట్ 21 ఆధ్వర్యంలో డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య, గడ్డం నగేష్, కలతోటి సురేష్ కోరారు. రాష్ట్ర సమస్యల పరిష్కార వేదికైన ప్రజా వేదిక తాడేపల్లిలో ఉన్న ప్రజా ప్రతినిధులు, ఎంఎల్ఎ నక్క ఆనందబాబును, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్, డాక్టర్ డి.చంద్రశేఖర్‌ను కలిశారు. ఆ ప్రాంగణంలో మెరుగైన వసతలకు, నిర్వహణకు సంబంధించి వినతి పత్రాలను సమర్పించి వివరించారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయ మహాశిల్పం పేరుతో డా.అంబేద్కర్ స్మృతి వనంలో నిర్మించుకున్న తరువాత ప్రజాస్వామ్య వాదులకు, మహాత్మ జ్యోతిరావు ఫూలే-డా. అంబేద్కరిస్టులకు, సమతా, మానవతా వాదులకు, కుల నిర్మూలన వాదులకు, సామాన్య ప్రజలకు ఆహ్లాదకరమైన విహారానికి అణువుగా ఉండటంతో కుటుంబాలతో సందర్శిస్తున్నారన్నారు. వెంటనే డ్వాక్రా బజారును స్మృతి వనం ప్రాంగణం నుండి తొలగించాలని కోరారు. స్మృతి వనం స్వయం సమృద్ధి కలిగిన గ్రీన్ ప్రాజెక్ట్ దీని నిర్వహణకు అయ్యే ఖర్చును విగ్రహం వెనుక వైపున ఉన్న రెండు అంతస్తుల్లో కన్వెన్షన్ ఫంక్షన్ హాల్స్‌ను పూర్తిగా నిర్మించి, పలహారశాలను ప్రారంభిస్తే ఈ ప్రాజెక్టుకు ఆదాయం సమకూరుతుందన్నారు. బడ్జెట్‌ను కేటాయించి 200 మంది ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలన్నారు. బాబాసాహె విగ్రహం కింద భాగంలోని మొదటి అంతస్తులో ఉన్న డాక్టర్ అంబేద్కర్ సౌత్ ఇండియా కనెక్ట్, కొన్ని విభాగాలు అసంపూర్తిగానే మిగిలిపోయాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని అన్నారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

యువత క్రీడల్లోనూ రాణించాలి

సిహెచ్.బాబూరావు



మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

విజయవాడ : యువతీ యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పట్టణ పౌర సమాఖ్య రాష్ట్రనాయకులు సిహెచ్.బాబూరావు అన్నారు. డివైఎఫ్ఐ, భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కమిటీల ఆధ్వర్యాన 13,14,15వ తేదీల్లో జరిగిన బాలబాలికలకు ఆటలపోటీలు, స్త్రీలకు ముగ్గులపోటీలు, మ్యూజికల్ చైర్, బాలబాలికలకు మ్యూజికల్ చైర్, స్త్రీలకు పరుగుపందెం జరిగిన సందర్భంగా విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సభ భగత్‌సింగ్ గ్రంథాలయం వద్ద అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. పెద్ద ఎత్తున యువతీయువకులు స్త్రీలు, పురుషులు పాల్గొన్నారు. ఈ సభనుద్దేశించి సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానాన్ని సంపాదించాలని, సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడి మంచి పౌరులుగా తీర్చిదిద్దబడాలని, మతవాద శక్తులను సమాజం నుండి పారద్రోలాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ యువజనులకొరకు ఎంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. ముగ్గులపోటీలకు జడ్జ్‌గా ఉన్న ఆడుసుమిల్లి ప్రతిమా మాట్లాడుతూ ఇక్కడ ఇంతమంది యువతీయువకులు, స్త్రీలు, పురుషులు వచ్చి ఆటాపాటా కార్యక్రమాల్లో పాల్గొంటుంటే నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ సభలో ఐద్వా జిల్లా కార్యదర్శి శ్రీదేవి మాట్లాడుతూ స్త్రీలు వంటింటి కుందేళ్లుగా ఉండకుండా ఇంతమంది వచ్చి ముగ్గుల పోటీల్లో, మ్యూజికల్ చైర్, పరుగుపందాల్లో పండుగరోజు అయినా పాల్గొనటం విశేషమని అందరినీ అభినందించారు. ఈ సభలో ఐలు రాష్ట్ర నాయకులు సంపర శ్రీనివాసు, ఆంధ్రా డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి దాక్టర్ శిల్పా, ఎల్ఐసి అలిండియా నాయకులు, సిఐటియు రాష్ట్ర నాయకులు సుధాకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, గరికపాటి సునంద తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. యువతీయువకులు డాన్స్ వేసి సభలో పాల్గొన్న వారందరినీ ఉత్సాహపరిచారు. ఈ సభకు పౌరసంక్షేమసంఘ నాయకులు మురహరి, దావులూరి శ్రీనివాసరావు, బిల్డింగు వర్కర్స్ యూనియన్ నాయకులు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం :

రెడ్డిగూడెం మండలం, నాగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 - 2004 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా తమ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు ఎస్‌కెవిడి.ప్రసాద్, ఫిజిక్స్ మాష్టారు సురేష్, తెలుగు ఉపాధ్యాయుడు రవికిరణ్, పిఇటి నాగరాజు, పూర్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి హత్య



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సామాజిక మాధ్యమ కార్యకర్త వికలాంగుడు యర్రంశెట్టి ఆంజనేయులు (45) గురువారం రాత్రి హత్యకు గురయ్యారు. పట్టణంలోని సత్యనారాయణపురం సమీపంలోని సాయినగర్ ప్రాంతంలో రోడ్డు పక్కన గల ఆర్చి వద్ద ఈ హత్య జరిగింది. సేకరించిన సమాచారం మేరకు భర్తతో విడాకులు తీసుకున్న మహిళ బెల్లంకొండ శేషుకుమారితో నాలుగు సంవత్సరాలుగా ఆంజనేయులు సహజీవనం చేస్తున్నాడు. ఈ మహిళ కుమారుడు నరేష్ తన తండ్రితో కలిసి ధనంబోడ్ కాలనీలో ఉంటున్నాడు. గురువారం రాత్రి నరేష్ ఆంజనేయులకు ఫోన్‌చేసి బయటకు రావాలని పిలవగా ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆంజనేయులు సాయినగర్ వంతెన వద్దకు రాగా నరేష్ బైకుతో ఆంజనేయులు బైకును ఢీ కొట్టి కిందపడేశాడు. అక్కడే ఘర్షణకు దిగి తనతో తెచ్చుకున్న కత్తితో మెడపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఆంజనేయులు తన స్నేహితులైన గోపి, విజయ్ కుమార్‌కు ఫోన్ చేయగా వారు తొర్రగుంటపాలెం నుండి వచ్చి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. నిందితుడు నరేష్ పలుమార్లు ఆంజనేయులు నుండి డబ్బులు అడిగి తీసుకోవటం, ఘర్షణ పడటం చేసేవాడని, కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. గతంలో సామినేని ఉదయభానుకు అనుచరుడుగా ఉన్న ఆంజనేయులు వైసిపిలో సోషల్ మీడియా కార్యకర్తగా ఉండేవాడు. గత ఎన్నికలకు ముందు వైసిపిని వీడి టిడిపిలో చేరాడు. గతంలో ఉద్యోగం ఇప్పించే విషయంలో ఓ మహిళ నుండి డబ్బులు కాజేశాడనే అభియోగంపై అరెస్టు అయ్యాడు. మృతుని అక్క వల్లంపల్లి మహేశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్, ఆయన సోదరులు శ్రీరామ్ చిన్నబాబు, వైసిపి జగ్గయ్యపేట ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, ఐదో వార్డ్ కౌన్సిలర్ మనోహర్, ప్రముఖ న్యాయవాది పసుపులేటి సత్య శ్రీనివాసరావు ఆంజనేయులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



రెడ్డిగూడెంలో కబడ్డీ ఆడుతున్న మహిళలు

మహిళలకు కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో మన్నెశ్రీ జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు కబడ్డీ, టెన్నికాయిట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ పునరుద్ధరణ పనులు వేగవంతం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ శ్రీ శుక శ్యామలాంభ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పునరుద్ధరణ పనులు వేగవంతం కానున్నాయి. ఈ దేవాలయానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 1.30 లక్షలు విడుదల అయ్యాయి. ఈ నిధులతో శివాలయంలోని నాలుగు ఉపాలయాల పునరుద్ధరణ, నంది మండపం ఆధునీకరణ, ఫ్లోరింగ్, వంటశాల నిర్మాణం చేపట్టనున్నారు. ఇప్పటికే ఈ నిర్మాణాలకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. ఈ నేపథ్యంలో త్వరలో కాంట్రాక్టర్ పనులు ప్రారంభించనున్నారు. ఈ పనులతో పాటు శివాలయం ముందు భాగంలో గతంలో ఉన్న షాపులను తొలగించి చుట్టు ప్రహరీ గోడలు నిర్మాణం చేపట్టేందుకు ఆలయ ఛైర్మన్ తన సొంత నిధులు ఖర్చు చేస్తానని ముందుకు రావడంతో షాపులు తొలగింపు పై వివాదం నెలకొంది. అయితే శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సీతారామయ్య నందిగామ శివాలయం లో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా షాపుల నిర్వాహకులను పిలిచి చర్చించారు. ఈ నేపథ్యంలో షాపుల నిర్వాహకులు షాపులు ఖాళీ చేయడానికి అంగీకరించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఛైర్మన్ ప్రహరీ గోడ నిర్మాణానికి అంగీకార పత్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ సీతారామయ్య కు అందజేశారు. దీంతో ఆలయ పునరుద్ధరణకు పూర్తిగా అడ్డంకులు తొలగిపోయాయి. వచ్చే నెల 10వ తేదీన, కళ్యాణం, 11న రథోత్సవం జరుగనున్న నేపథ్యంలో అప్పటికి దాదాపుగా ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు వేగవంతం చేయాలని అసిస్టెంట్ కమిషనర్ సీతారామయ్య తెలిపారు. నందిగామ శివాలయం పునరుద్ధరణ పనులలో భాగంగా ఆలయం చుట్టు ప్రహరీ గోడలు నిర్మాణం కోసం నిధులు ఖర్చు చేస్తానని అసిస్టెంట్ కమిషనర్ సీతారామయ్య కు లిఖిత పూర్వక పత్రం అందించారు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ గంగాధర్, ఆలయ కమిటీ ఛైర్మన్ వాసిరెడ్డి రామనాద మురళీ కుమార్, అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వాహకులు శాఖమూరి వంశీ లతో పాటు పలువురు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



అంగీకార పత్రం అందజేస్తున్న ఆలయ ధర్మకర్త, కమిటీ ఛైర్మన్


ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ : కలెక్టర్

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శుక్రవారం మండల అభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వ హణపై ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతా వరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, వాతావరణ కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం, పిల్లలు భవిష్యత్ తరాలకు పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లాలో గ్రామస్థాయిలో ప్రభుత్వ సంస్థల్లో జంగిల్ క్లియరెన్స్, మండల, నియోజకవర్గ స్థాయిలో మానవహారాలు చేపట్టాలని, ఈ కార్యక్రమాలకు శాసనసభ్యులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, మొక్కలు నాటించాలని సూచించారు. ప్రతి గ్రామంలో పాఠశాలలు అంగన్వాడీలు వంటి ప్రభుత్వ కార్యాలయాలు సంస్థలలో ఎక్కువగా జంగిల్ క్లియరెన్స్ చేయదగ్గ వాటిని గుర్తించి, ఉపాధి హామీ కింద జంగిల్ క్లియరెన్స్ చేయాలని, లోకల్ నర్సరీల నుంచి మొక్కలు తీసుకుని మొక్కలు నాటడం జరగాలని అన్నారు. జిల్లా పరిషత్ సీఈవో కె. కన్నమనాయుడు, డ్వామా పిడి శివప్రసాద్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

సమగ్ర శిక్ష ఇన్చార్జి ఎపిసిగా ఫణి ధూర్జటి



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్ష జిల్లా ఇన్చార్జి ఏపీసీగా ఫణి ధూర్జటి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఏపీసీగా విధులు నిర్వహించిన కె.రాములు నాయక్ ఏలూరు జిల్లా కె ఆర్ పురం ఐటిడిఏ పిఓగా బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్సి వెల్ఫేర్ అండ్ ఎంపవర్మెంట్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఫణి ధూర్జటి కి సమగ్ర శిక్ష ఎపి సి గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు కేసరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అశ్విన్, స్వర్ణ లక్ష్మి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తోట నరేష్ శుక్రవారం తెలిపారు. వీరు జనవరి 19 నుండి 22వ తేదీ వరకు చత్తీస్గఢ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ పోటీలలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షులు మహేష్ కార్యదర్శి దినేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం క్రీడలను ఆడటం వలన మానసికంగా ఆరోగ్యంగాను శారీరకంగా చాలా దృఢంగా ఉంటారని అన్నారు. ఎంపికైన విద్యార్థులను కేసరపల్లి సర్పంచ్ మౌనిక, పొట్లూరి బసవరావు ప్రత్యేకంగా అభినందించారు.

అన్నదానం ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : శ్రీ కోదండ రామ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాల యం వద్ద గల శ్రీ కోదండ రామాలయంలో 80వ వార్షిక ధనుర్మాసోత్సవాలు వైభవోపేతంగా ముగియడంతో శాంతి నిమిత్తం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాలకెల్లా అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు డొక్కు రాంబాబు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, టిడిపి నాయకులు కడియాల గణేష్, చేకూరు జగన్మోహన్రావు పాల్గొన్నారు.

నవోదయ పరీక్ష కేంద్రాలు పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం జరగనున్న నవోదయ ప్రవేశ పరీక్ష కేంద్రాలను శుక్రవారం గన్నవరం మండల విద్యాశాఖ అధికారి కొండా రవికుమార్ పరిశీలించారు. ఆరు మండలాల నుంచి బాలుర ఉన్నత పాఠశాలలో 11 గదులలో 24 మంది విద్యార్థులు చొప్పున 263 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 12 గదులలో 24 మంది విద్యార్థులకు చొప్పున 288 విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా నిర్వహణ అధికారిగా గొట్టం వెంకట రవిబాబు, బాలికల ఉన్నత పాఠశాల నిర్వహణ అధికారిగా ఝాన్సీ వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని సూచించారు.



ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకర్గం ముస్తాబాద గ్రామంలో ప్రమదవశాత్తూ మరణించిన జనసేన కార్యకర్త కైలె సతీష్ కుటుంబానికి జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించారని పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ చిమట రవివర్మ శుక్రవారం తెలిపారు. చెక్కుని ఆహార, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, గన్నవరం నియోజకవర్గ సమన్వాయకర్త చలమశెట్టి రమేష్ బాబు పాల్గొన్నారని పేర్కొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వాలు 40 వేలకు చేరుకున్నాయని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు బొ బ్బా గోవర్ధన్, బండే శ్రీనివాసరావులు తెలిపారు. శుక్రవారం అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద సభ్యత్వ నమోదుపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారి సభ్య త్వాలు రెన్యువల్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోగినేని సోమశేఖర రావు, మేడికొండ విజయ్, కంచాల సుందర్రావు, బచ్చు రఘునాథ పాల్గొన్నారు తోట శ్రీనివాసరావు తదితరులు తో కలిసి ఎస్టీలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బర్మా శ్రీనివాసరావు, విజయ్, మండలి బాజీ పాల్గొన్నారు

నూతన వస్త్రాలు బహూకరణ

ప్రజాశక్తి - నాగాయలంక : శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి పురస్కరించుకుని కాపు సంక్షేమ సంఘం నేతృత్వంలో శుక్రవారం సేవా కార్యక్రమాలు జరిగాయి. దీనిలో భాగంగా నాగాయలంక మండల శ్రీ కృష్ణదేవరాయ కాపుసంఘం అధ్యక్షుడు భోగాది సోమశేఖర (చిన్నారి) సౌజన్యంతో పర్రచివర డిండి గ్రామంలోని 60 మంది పేదలు,ఎస్ టి లకు శుక్రవారం నూతన దుస్తులు బహూకరించారు. సంఘం నాయకుడు

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో వేలంపాటలు

ప్రజాశక్తి-మోపిదేవి : గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో లైసెన్స్ హక్కుల కోసం శుక్రవారం వేలం పాట నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవంలు సందర్భంగా ఫిబ్రవరి మొదటి వారంలో దేవస్థాన ప్రాంగణంలో ఏర్పాటు చేయుటకు సీల్డ్ టెండర్ ప్రకటన ద్వారా లైసెన్స్ హక్కు పొందిన వారి వివరాలను ఆలయ ప్రధాన అధికారి డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వర ప్రసాద్ రావు తెలియజేశారు. చాందిని పెండాల్స్ వేయుటకు మచిలీపట్నంకు చెందిన సిహెచ్ .తిరుమల లైసెన్స్ పొందారు. ఐరన్ వాటర్ ప్రూఫ్ పెండాల్స్ వేయుటకు ఎవరు సీల్డ్ టెండర్ లో పాల్గొనక పోవడంతో వాయిదా వేశారు. దేవాలయ ప్రాంగణం, స్టేజి మండ పంలు, ఈవెంట్స్ డెకొరేషన్ అలంకరణ చేయుటకు బారి కెట్లు ఏర్పాటు చేయుటకుగాను పెదకళ్ళేపల్లికి చెందిన మెరకనపల్లి .నరేష్ బాబు లైసెన్స్ పొందారు.



నగదు అందజేస్తున్న రంగబాబు దంపతులు

పిరమిడ్ ధ్యాన కేంద్రానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలం లోని బొడ్డపాడు గ్రామంలో సచివాలయ భవనంపై నూతన పిరమిడ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి శు క్రవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ పిరమిడ్ ధ్యాన కేంద్రాల వ్యవస్థాపకులు జగద్గురువు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నేషనల్ వెజిటేరియన్ మూమెంట్ అధ్యక్షులు మరియు కద్లాల్ మహేశ్వర, మహా పిరమిడ్ అడిషనల్ ట్రస్టీ వల్లూరు శివనాగ కృష్ణ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం బొడ్డపాడు గ్రామసర్పంచ్, కృష్ణాజిల్లా పిరమిడ్ సేవాదళ్ కన్వీనర్ మూడే శివ శంకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఒకే ఇంటికి నాలుగు పన్నులు వసూలు చేస్తున్నారని నిరసన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఒకే డోర్ నెంబర్ పై నాలుగు ఇంటి పన్నులు వసూళ్ళు చేస్తున్నారని ఓ ఇంటి యజమాని మచిలీ పట్నంలోని సచివాలయం ముందు నిరసనకు దిగాడు. మచిలీపట్నం లోని మాచవరానికి చెందిన ఏవీవీ సాంబశివరావు 2010లో 72 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి తన భార్య పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. చిన్న ఇంటిని నిర్మించుకోగా అప్పటి నుంచి గతంలో తన పేరు పై విధిస్తున్న పన్నుకు మరో రెండు పన్నులు జోడించి నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు. పన్ను కట్టకపోతే వాటర్ కనెక్షన్ కట్ చేస్తామని అడ్మిన్ దురుసుగా మాట్లాడుతున్నాడని, నగర కమీషనర్ విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



కళ్యాణ వేదిక నిర్మాణానికి విరాళం అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : శ్రీలక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణ వేదిక నిర్మాణానికి గన్నవరం చెందిన కాసన్నేని రంగబాబు పద్మప్రియ దంపతులు వారి తాతగారు జాస్తి శేషావతారం శేషాచలమ్మ జ్ఞాపకార్థం 50 వేల రూపాయలు, వారి తల్లిదండ్రులు కాసన్నేని వెంకటరత్నం కృష్ణకుమారి జ్ఞాపకార్థం 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. గన్నవరం చెందిన కాసన్నేని రాధాకృష్ణ జ్ఞాపకార్థం వారి కుమార్తె లు దేవిశ్రీ, శ్రీవినీల చేతుల మీదుగా అందజేశారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నిత్యాన్నదానం పథకమునకు హైదరాబాద్కు చెందిన బి. సందీప్ కుటుంబ సభ్యులు శుక్రవారం భారీ విరాళం సమర్పించారు. 75,116 రూపాయలు ఆలయ ఉపకమిషనర్ కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావుకి అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

హైవేలపై హెల్మెట్ తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : హైవేలపై ప్రయాణించే టూ వీలర్స్ వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్లో జరిగింది. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు వాటి నివారణకు తీసుకుంటున్న చర్యలపై కమిటీ సమీక్షిం చింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి, సంబంధిత శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి ప్రమాదాల నివారణ చర్యలు తీసుకో వాలన్నారు. హిట్ అండ్ రన్ కేసులు కలెక్టర్ సమీక్షిస్తూ సకాలంలో కేసు వివరాలు సంబంధిత సైట్ లో నమోదు చేయడం ద్వారా క్షతగాత్రులకు బాధితులకు భీమా అందేలా చూడాలన్నారు, నేరాలు దోపిడీలు వంటివి జరగకుండా హైవేలపై సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు జాతీయ రహదారి 65 గురజాడ క్రాసింగ్ అండర్ పాస్ వద్ద లైటింగ్, డ్రైనేజీ సమస్య పరిష్క రించాలని, అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం ఉన్న సిగ్నల్స్ అన్ని పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై పశు వుల సంచారం లేకుండా పశు పోషకులలో అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె. చంద్రశేఖరరావు, జిల్లా రవాణా శాఖ అధికారి బి ఎస్ ఎస్ నాయక్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, ట్రాఫిక్ సిఐ శివకుమార్, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ పాల్గొన్నారు.



డ్రెయినేజీల్లో మందు చల్లుతున్న ఆరోగ్య సిబ్బంది

ఫ్రైడే-డ్రై డే

ప్రజాశక్తి - గంపలగూడెం : టౌన్ పరిధిలో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని స్థానిక వైద్య-ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. టౌన్ పరిధిలో పర్యటించి, మురికిగుంటలు మురికి కాలువలు గుర్తించారు. అందులో ఉత్పత్తి అవుతున్న దోమల నివారణకు మందు నీళ్లను పోశారు. దీనితో లార్వాదశలో ఉన్న దోమల ఉత్పత్తి నాశనమవుతుందని వివరించారు. హెచ్‌వి.నళిని కుమారి, ఎఎన్ఎం సరస్వతి, ఆశా వర్కర్లు ఉన్నారు.



గని ఆత్కూరులో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం గని ఆత్కూరులో కొత్తపేటలో గ్రామాల్లో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని పంటల గురించి తెగుళ్ల గురించి విత్తనాల గురించి పంటల బీమా గురించి వివరించారు. ప్రతి రైతు పంటల సాగు వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎడిఎ కె.శ్రీనివాస్ మండల వ్యవసాయ శాఖ అధికారి కె.విజయకుమార్ గ్రామీణ వ్యవసాయ సహాయకురాలు సాహిత్య ఋషి, రైతులు పాల్గొన్నారు.

మెయిన్ రోడ్లపై ఆక్రమణలు తొలగించండి

వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర రావు వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రోడ్డుకిరువైపుల ఉన్న వ్యాపారస్తులు రోడ్లపైన సామాన్లు పెట్టడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగుతున్నాయని ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చాలని మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు కమిషనర్ రామ్మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని నెహ్రూ చౌక్ నుండి అమ్మాణి కాలేజీ వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపుల ఉన్న వివిధ వ్యాపారస్తులు రోడ్డుపైకి మెట్లు కట్టి, రోడ్డు పైనే షాపులోని సామన్లు ఉంచి అక్కడ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారన్నారు. ఆక్రమణలు తొలగించి పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని వినతిపత్రంలో కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సిపిఎం సభ్యుడు నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం :

టౌన్‌కు చెందిన సిపిఎం సభ్యుడు ముత్యాల నాగేశ్వరరావు (65) గురువారం రాత్రి మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం ఉదయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గువ్వల సీతారామిరెడ్డి, టౌన్ శాఖ కార్యదర్శి మీసాల గోపాలరావు, మండల కమిటీ సభ్యుడు మీసాల గోపాలకృష్ణ, రామకృష్ణ, గోపరాజు, అన్నా దొరై, రామకృష్ణ నివాళులర్పించారు.



ఎరువుల దుకాణాలపై దాడి - అమ్మకాలు నిలిపివేత

ప్రజాశక్తి - ఎ.కొండూరు, తిరువూరు :

మండలంలోని ఎరువుల పురుగు మందుల దుకాణాల్లో ఇంటర్నల్ స్క్వాడ్ వ్యవసాయ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా లేని మూడు షాపుల్లో రూ.9,52,159 ల ఎరువుల విక్రయాలను నిలిపివేయాలని ఎరువులు దుకాణాల డీలర్లను ఆదేశించారు. ఇంటర్నల్ స్క్వాడ్ ఎడిఎ ఎం.శ్రీనివాసరావు తిరువూరు మండల వ్యవసాయ అధికారి పి.పద్మ ఎ.కొండూరు మండల వ్యవసాయ అధికారి షేక్ టిప్పు సుల్తాన్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. దాడుల్లో చీమలపాడులోని సాయి ఎంటర్ ప్రైజెస్‌లో రూ.3,54,639 ల ఎరువులను, ఎ.కొండూరులోని శ్రీ లక్ష్మి గణపతి ఎంటర్ ప్రైజెస్‌లో రూ.1,48,107ల ఎరువులను, కంభంపాడులోని శ్రీ లక్ష్మి హనుమాన్ ట్రేడర్స్‌లో రూ.4,49,359 ల ఎరువుల అమ్మకాలను నిలిపివేయాలని దుకాణాల యజమానులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో భౌతిక ఎరువుల నిల్వ, ఈ పాస్‌లో నిల్వలను తనిఖీ చేశారు. ఎరువుల అమ్మకాలకు సంబంధించి సోర్సు సర్టిఫికెట్ ఒ ఫారం ఎరువులు, బయో స్టిమీలెంట్‌కు సంబంధించి సోర్సు సర్టిఫికెట్ డాక్యుమెంట్స్ చూపించకపోవడం వల్ల పైన పేర్కొన్న మూడు దుకాణాల్లో ఎరువులు అమ్మకాలు నిలిపి వేసినట్లు ఎ.డి.ఎమ్.శ్రీనివాసరావు తెలిపారు. దుకాణాల యజమానులు ఎఫ్‌సిడి 1985 చట్టం ప్రకారం డీలర్లు ఎరువులు విక్రయాలకు సంబంధించిన రికార్డులు మూడు నుండి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో చూపించి మండల వ్యవసాయ అధికారికి చూపించి ఎరువులు విక్రయాలు జరుపుకోవచ్చు అని అన్నారు అల చెయ్యని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డీలర్లు తప్పని సరిగా ఫీజికల్ స్టాక్‌లు వేరియేషన్ లేకుండా చూసుకోవాలని ఏరోజు అమ్మకాలు ఆరోజు ఈ పాస్‌లో తప్పని సరిగా నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఎరువులు గరిష్ఠ ధరకు అమ్మకూడదని, ప్రతి డీలరు రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు బిల్లు ఇచ్చి రైతులతో సంతకం లేదా వేలిముద్ర తీసుకోవాలి అని ఆయన ఆదేశించారు.



తిరువూరు మండలంలో ఎరువుల దుకాణం తనిఖీ చేస్తున్న అధికారులు



ఎ.కొండూరు మండలంలో...

గుండెపోటుతో సాక్షి విలేకరి మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం : గంపలగూడెం మండల సాక్షి దిన పత్రిక (విలేకరి) రిపోర్టర్ తాటి కొండ చంద్రశేఖర్ (57) గుండె పోటుతో మృతి చెందారు. శుక్రవారం సాయంత్రం చాతిలో నొప్పితో బాధపడుతూ కుప్పకూలిపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. మతుడు 10 సంవత్సరాల పాటు వార్త దినపత్రికలో పని చేసి, సాక్షి దినపత్రిక ఆవిర్భావం సాక్షిలో ఉన్నారు.





రైతులకు ఎండార్స్‌మెంట్ పత్రాలు అందజేత

ప్రజాశక్తి - విస్సన్నపేట : తెల్లదేవరపల్లి గ్రామంలో ఎండార్స్‌మెంట్ డాక్యుమెంట్ పత్రాలు తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి రైతులకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ భూమి సమస్యను పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెల్లదేవరపల్లి గ్రామ రైతుల సమక్షంలో చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి, రాయల సురేష్, సిపిఐ ఎంఎల్ నాయకులు హరినాథ్, వైస్ ప్రెసిడెంట్ ధారావతు చలపతి, ధారావతు నాగమల్లేశ్వర రావు, ధారావతు రాజేంద్రప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పెన్షన్ల తనిఖీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలోని పలు వార్డు సచివాలయాల పరిధిలో డయాలసిస్ రోగులకు మంజూరుచేసే పెన్షన్లను వైద్యాధికారులు తనిఖీ చేశారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రేష్మా బేగం ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పలువురు పెన్షనుదారుల ఇళ్ళకు వెళ్లి వారి స్థితిగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, ఆరోగ్య కార్యదర్శులు పాల్గొన్నారు.

ముచ్చినపల్లిలో ఆక్రమణలు, మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ముచ్చినపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఎ.కొండూరు - విస్సన్నపేట ఆర్ అండ్ బి రహదారి పక్కన దురాక్రమణ చేసిన స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేపట్టి ఆక్రమించిన స్థలాన్ని మెరక చేసేందుకు మట్టిని తరలించేస్తున్నారు. విస్సన్నపేట - ఎ.కొండూరు ఆర్అండ్‌బి తారురోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి రహదారికి మరమ్మతులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇటీవల కాలంలో రోడ్డు విస్తరణకు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించారు. దీంతో రోడ్డు ఇరువైపులా విశాలమైన స్థలం ఏర్పడింది. దీంతో దురాక్రమణదారుల కన్ను రోడ్డుకిరువైపులా ఉన్న విశాలమైన స్థలాలపై పడింది. ఇదే అదునుగా ముచ్చినపల్లి - కూనపరాజుపర్వ - ఎ.కొండూరు - విస్సన్నపేట నాలుగు రోడ్ల కూడలిలో దురాక్రమణలు ప్రారంభించారు. ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేపట్టి, దురాక్రమణలు చేస్తూ ఉన్న వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.



సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలం దేచుపాలెం గ్రామానికి చెందిన షేక్ కరీం సాహెబ్‌కు సిఎం సహాయనిధి చెక్కును ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శుక్రవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స చేయించుకుని సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన సిఎం సహాయనిధి రూ.1,75,582లు చెక్కును బాధితునికి అందజేశారు.



అనాసాగరానికి మొండిచేయి

ప్రజాశక్తి - నందిగామ :

నందిగామ పట్టణ పరిధిలో శుక్రవారం ఎపి విప్, నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య సుమారు రూ.4 కోట్లు ఖర్చుతో శంకుస్థాపనలు చేసిన పనులలో అనా సాగరం గ్రామానికి మొండి చేయి చూపించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జనరల్ ఫండ్, 15 ఆర్థిక సంఘం నిధుల్లో గ్రామ పరిధిలోని 19, 20, 1వ వార్డుల్లో ఒకటి అంటే ఒక అభివృద్ధి పనికి కూడా నిధులు కేటాయించక పోవడం దారుణమని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వార్డుల పరిధిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ గ్రామంలోని 19,20, 1వ వార్డులలో అత్యధిక మెజారిటీ వచ్చిందని, అయినప్పటికీ శుక్రవారం జరిగిన శంకుస్థాపన పనుల్లో ఒక అభివృద్ధి పనికి కూడా నిధులు కేటాయించక పోవడం పట్ల గ్రామస్తుల్లో నిరసన వినిపిస్తోంది. 20వ వార్డులో అనేక అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న, కనీసం పట్టించుకోలేదని, మహాలక్ష్మి దేవి గుడి దగ్గర అంతర్గత రోడ్డు దారుణంగా ఉందని, జాతీయ రహదారి నుంచి అనుసంధానంగా 20వ వార్డు కౌన్సిలర్ నివాసం ఉండే రోడ్డు దారుణంగా ఉందని, 19వ వార్డు పరిధిలోని ఎన్టీఆర్ బొమ్మ నుంచి హనుమంతుపాలెం రోడ్డు నడవటానికి సైతం వీలులేదని పరిస్థితిలో ఉంది.

ఇంకా ఈ గ్రామం పరిధిలో అనేక సమస్యలున్న అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ గ్రామ సమస్యలను పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. కేవలం పాత బైపాస్ నుంచి పాలిటెక్నిక్ కళాశాల రోడ్ 19వ వార్డు పరిధిలో చూపించారని, ఒకటో వార్డు పరిధిలో ఏ ఒక పని కేటాయించకుండా ఈ వార్డు పరిధిలో పట్టణంలోని బాబు జగజ్జీవనరావు బిల్డింగ్ ఎదురు రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. అయితే ఈ రోడ్డుకు మొదట 15వ ఫైనాన్స్ ఫండ్స్ నుంచి సుమారు రూ.6.40 లక్షలు చూపించి తరువాత జనరల్ ఫండ్ కింది రూ.5 లక్షలు చూపించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ పార్టీ అధికారంలో రావాలన్న అనాసాగరం గ్రామంలో మూడు వార్డులు (104,105,106) ఓట్లు గెలుపునకు కీలకం. ఈ సారి కూటమి ప్రభుత్వం అభ్యర్థికి ఇక్కడ దాదాపుగా 1544 వందల ఓట్లు మెజారిటీ వచ్చింది. ఇలాంటి గ్రామంలో కనీసం మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయకపోవడం ఏరు దాటగానే తెప్ప తగలేసినట్టు ఉంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, పురపాలక సంఘం అధికారులు అనాసాగరం అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతినెల మూడవ శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ సర్మిష్ట తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కి ఆరుగురు ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు రూపంలో అందజేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎవరైనా ఉద్యోగులు సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే ఈ ప్రత్యేక గ్రీవెన్సును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పంట నష్ట పరిహారం అక్రమాలపై విచారణ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల వల్ల లంక గ్రామాల్లో రైతులు పంటలు నష్టపోయారు. దీంతో ప్రభుత్వం పంట నష్ట పరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. నిజంగా సాగు చేసి పంటను కోల్పోయిన తమకు నష్టపరిహారం అందలేదని, పంటను సాగు చేయని అనర్హుల పేరులపై పంట నష్ట పరిహారం పడిందని, దీనిపైన విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని రైతులు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదులు చేశారు. దీనిపై జిల్లా ఉద్యాన శాఖ అధికారిని జ్యోతి శుక్రవారం రైతులను పిలిపించి విచారణ చేపట్టారు. 68 మందికి ఏ పంట సాగు చేయనప్పటికీ పంట నష్టపరిహారం వారి ఖాతాల్లో జమ అయ్యిందని, వారి పేర్లను లిఖితపూర్వకంగా రైతులు అందించారు. దీనిపైన విచారణ జరిపి నిజంగా సాగు చేసిన తమకు పంట నష్ట పరిహారం అందించాలని కోరారు.

రైతులు నిరసన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్ ఇవ్వాలని మండలంలోని రొయ్యూరు శివారు తోడేళ్ల దిబ్బలంక,వల్లూరుపాలెం గ్రామ రైతులు శుక్రవారం తోట్లవల్లూరు విద్యుత్ కార్యాలయం ముందు నిరసన చేశారు. వ్యవసాయానికి 9 గంటలు ఇవ్వవలసిన విద్యుత్తును రెండు రోజుల నుంచి 7 గంటలు మాత్రమే ఇస్తున్నారని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమకు 9 గంటల విద్యుత్ ఇవ్వాలని



వినతిపత్రం అందిస్తున్న రైతులు

రైతులు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారి దేవదాసుకు వినతి పత్రం అందించారు.

ముప్పారాజా సస్పెన్షన్‌ను పునఃసమీక్షించాలి

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ముప్పా రాజా సస్పెండును పార్టీ పునఃసమీక్షించుకోవాలని పార్టీ వీర మహిళ, కంకిపాడు పిహెచ్‌సి చైర్మన్ బోయిన రోహిణి కుమారి అన్నారు. ముప్పారాజా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు, కోడి పందాలు నిర్వహించడంపై అధిష్టానం ఆగ్రహం చేసి పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ సందర్భంగా స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి ముప్పారాజా కృషి చేశారన్నారు. ముప్పరాజాకు ఎలాంటి షోకాస్ నోటీసులు, సమాచారం లేకుండా నేరుగా అధిష్టానం సస్పెండ్ చేయడం సరైన చర్య కాదని, తిరిగి పార్టీలోకి తీసుకోవాలని కోరారు.



విక్కుర్తి శ్రీనివాసును సత్కరిస్తున్న దృశ్యం

విక్కుర్తి శ్రీనివాసుకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసును కోడూరుకు చెందిన వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పలువురు యువకులు, ఉద్యోగులు అవనిగడ్డలోని ఆయన స్వగహంలో కలిశారు. ఈ ప్రాంతంలో సేవా కార్యక్రమాలు విస్తతంగా చేపడుతున్న శ్రీనివాసన్ కలసి అభినందనలు తెలిపారు. మండలాల్లో ప్రజల ఆపద సమయాలలో చేపడుతున్న కార్యక్ర మాలు వారికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. కోడూరు మండలానికి చెందిన పలు గ్రామాల చెందిన యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసును వారంతా ఘనంగా సత్కరించారు.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మాజీ జెడ్పిటిసి టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు పార్టీ శుక్రవారం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు చేత కేక్ కట్ చేయించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు. టిడిపి నేతలు బో బ్బా గోవర్ధన్, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, కోడూరు టిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్, యువ నాయకులు మేడికొండ విజయ్, కర్ర సుధాకర్ పాల్గొన్నారు

కళాశాలలు, పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : పండుగలు, సెలవు దినాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై, కళాశాలలపై చర్యలు తీసుకోని వాటి గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సలీం డిమాండ్ చేశారు. శుక్రవారం కష్ణా జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ అండ్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వం ప్రకటించిన సెలవు దినాల్లో ప్రత్యేక తరగతులు పేరుతో క్లాసులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా డిఇఓ రామారావుకి అలాగే ఆర్ఐఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుడివాడలోని విశ్వవిజ్ఞాన్, నారాయణ, చైతన్య పాఠశాలలు అలాగే నారాయణ, బిఎస్ఎన్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వాటి గుర్తింపు రద్దు చేయాలని, అంతే కాకుండా వచ్చే ఎడ్యుకేషన్ ఇయర్ నుండి అడ్మిషన్ చేసుకునే అవకాశం ఇవ్వకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం ఈనెల 10వ తేదీ నుండి 19వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఇచ్చాయని, కానీ కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ ఆదేశం తుంగలోకి తొక్కి ఇష్టానుసారంగా ప్రత్యేక తరగతుల పేరుతో తరగతులు నిర్వహిస్తున్నాయన్నారు. గుడివాడ మండల అధ్యక్ష కార్యదర్శులు పండు, నాగేంద్ర పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో సంకష్టహర చతుర్ద సందర్భంగా శుక్రవారం అత్యంత వైభవంగా హోమ పూజలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమ పూజల్లో 90 మంది దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానంలో సంకటహర శ్రీలక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు(వాసు) తెలిపారు.

చంద్రశేఖరరావు సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-ఘంటసాల : గొర్రెపాటి విద్యా ట్రస్ట్ కోశాధికారి గొర్రెపాటి చంద్రశేఖరరావు సేవలు ఆదర్శనీయమని ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాధబాబు-ఇందిరా దంపతులు పేర్కొన్నారు. శుక్రవారం ఘంటసాలలో చంద్రశేఖరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా చంద్రశేఖ రరావు చిత్రపటానికి ఎన్నారై రంగనాధబాబు-ఇందిరా దంపతులతో పాటు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకష్ణ మాట్లాడుతూ ఎన్నారై రంగనాధబాబు సహకారంతో గొర్రెపాటి విద్యా ట్రస్ట్ కోశాధికారిగా చంద్రశేఖర రావు 30 ఏళ్ల నుంచి పనిచేసి అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై వేమూరి రాజేష్, చల్లపల్లి విజయ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ నాగళ్ళ భీమారావు, ఘంటసాల యు.వి.ఆర్ గొర్రెపాటి స్కూల్ ప్రిన్సిపల్ లోయ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



చంద్రశేఖరరావుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

ఐడిబిఐ సూపర్ సీనియర్ సిటిజన్ ఫిక్స్‌డ్ డిపాజిట్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐడిబిఐ బ్యాంక్ సూపర్ సీనియర్ సిటిజన్స్ ఫిక్స్‌డ్. డిపాజిట్ ప్రారంభించినట్లు బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ సుమిత్ తెలిపారు. నగరంలోని బ్యాంక్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. 80 ఏళ్ళ, అంతకన్నా ఎక్కువ వయస్సున్న వ్యక్తుల ఆర్థిక అవసరాలను పరిష్కరించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉత్పత్తి ఐడిబిఐ చిరంజీవి సూపర్ సీనియర్ సిటిజన్ పథకం అన్నారు. నూతన ఎఫ్‌డిని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. ఇది బ్యాంక్ ప్రామాణిక ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లపై అదనంగా 65 బేసిస్ పాయింట్లు, సీనియర్ సిటిజన్ రేట్లపై 15 బేసిస్ పాయింట్లు అందిస్తుందని తెలిపారు. ఈ ఆఫర్ పెద్దల విభాగానికి సురక్షితమైన, భద్రతతో కూడిన పెట్టుబడి ఎంపికను అందిస్తుందని తెలిపారు. ఇది వారికి ఆర్థిక భద్రత, మనశ్శాంతిని హామీ ఇస్తుందని ఐడిబిఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సుమిత్ ఫక్కా తెలిపారు.

కెఎల్ యూనివర్సిటీ పరీక్షా ఫలితాల్లో 'శారదా' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మొగల్రాజపురంలో ఉన్న 'శారదా విద్యా సంస్థల్లో' సీనియర్ ఇంటర్ ఎంపిసి విద్యార్థి ఎ.వెంకటసాయి నిఖిల్ 6న కె.ఎల్.యూనివర్సిటి వారు నిర్వహించిన ఫేజ్-1 ఎంట్రన్స్ పరీక్షలో జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు సాధించాడని శారద విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.రమేష్ బాబు తెలిపారు.



మొగల్‌రాజపురంలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం ర్యాంక్ సాధించిన విద్యార్థికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ విద్యార్థులు డీమ్డ్ యూనివర్సిటీలకు సంబంధించిన అన్ని ఎంట్రన్స్ పరీక్షలకు హాజరవుతారని అన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించే ఏ ఎంట్రన్స్ పరీక్షలైనా రాసే విధంగా తమ విద్యార్థులకు మంచి తర్ఫీదు ఇస్తున్నాయన్నారు. అన్ని ఎంట్రన్స్ పరీక్షల్లో ఉత్తమర్యాంకులను సాధించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఎ.వెంకటసాయి నికిల్‌ను ఆదర్శంగా తీసుకుని మంచి ఫలితాలను సాధించాలని కళాశాల అడ్వైజర్ ఈ.యస్.ఆర్.కె.ప్రసాద్, కళాశాల జి.యమ్.జి.వి రావు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు ఎ.వెంకటసాయి నిఖిల్‌ను అభినందించారు.

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్ సిరీస్ ముందస్తు రిజర్వేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, తమ తదుపరి గెలాక్సీ ఎస్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌ను వినియోగదారులు ముందస్తు రిజర్వ్ చేసుకోవచ్చని సంస్థ ప్రతినిధి కె.రాజేష్ తెలిపారు. నగరంలోని శామ్సంగ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. సామ్‌సంగ్ డాట్ కాం, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లు, ప్రముఖ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్‌లలో రూ.2వేల టోకెన్ మొత్తాన్ని చెల్లించడం ద్వారా ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్ సిరీస్‌ను ప్రీ-రిజర్వ్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రీ-రిజర్వ్ చేయబడిన కస్టమర్‌లు ముందస్తుగా ఫోన్ సొంతం చేసుకోవటానికి అర్హులన్నారు. కొత్త గెలాక్సీ ఎస్.సిరీస్ పరికరాలను కొనుగోలు చేయడంపై రూ.5వేల వరకు ప్రయోజనాలను పొందుతారన్నారు.

హెల్మెట్ ధారణపై అవగాహన



తిరువూరులో అవగాహన కల్పిస్తూ హెల్మెట్ అందజేస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఆర్‌టిసి బస్ స్టేషన్‌లో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం గ్రామీణ ప్రయాణికులకు రోడ్డు భద్రత పట్ల మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎంవిఎన్ రాజు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా అటుగా బైక్‌పై వెళ్తున్న వాహనదారుని ఆపి హెల్మెట్ అందించి, సురక్షిత ప్రయాణం, ఆనందకరమైన జీవితం కోసం తప్పక తలకు హెల్మెట్ ధరించాలని అన్నారు. కారు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, మద్యం తాగి వాహనం నడపకూడదని, చిన్న పిల్లలకు వాహనాలను నడపటానికి ఇవ్వదని సూచించారు. ఆటోలో ఓవర్ లోడ్ ప్రయాణం మంచిది కాదని ఆయన అన్నారు. సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్క వాహనదారులు వాహనాల పేపర్స్, ఇన్సురెన్స్, పొల్యూషన్ చెల్లుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ కార్యాలయం సిబ్బంది, ప్రజలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట : స్థానిక నూజివీడు రోడ్డులో ద్విచక్ర వాహనాలను ఎస్ఐ జి.రామకృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్లు వాహన పత్రాలు లేని, నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా వాహనదారులను తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నిబంధన పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జి.రామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరువూరు : హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. హెల్మెట్ లేకుండా వచ్చే వాహనాలను సీజ్ చేస్తామని హెల్మెట్ కొనుగోలు చేసి ఇచ్చిన తర్వాత వాటిని విడుదల చేస్తామని స్పష్టం చేశారు. బైపాస్ రోడ్డు అయ్యప్ప స్వామి దేవాలయం సెంటర్‌లో హెల్మెట్ లేకుండా తిరువూరు పట్టణంలోకి అనుమతి లేదని వచ్చిపోయే వాహనదారులను ఆపి హెల్మెట్ లేని వారిచేత వాటిని శుక్రవారం కొనుగోలు చేయించారు. తాము బలవంతంగా హెల్మెట్లు కొనేందుకు ఒత్తిడి చేశామని, కానీ అది వాహనదారుల కుటుంబ భద్రతకు రక్షణ కవచం లాంటిదని వాహనదారులకు ఎస్ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామ : హెల్మెట్ లేకుండా వాహనం నడిపుతున్న వారి జరిమానాలు, పెండింగ్ చలానాలు పోలీసులు రికవరీ చేశారు. సిఐ వై.వి.లచ్చు నాయుడు ఆధ్వర్యంలో ఎస్.ఐ అభిమన్యు సిబ్బందితో నందిగామ పోలీస్ స్టేషన్ దగ్గరలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ అభిమన్యు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వారి ఆదేశాల మేరకు మీ వాహనాలపై ఏమైనా చలానాలు పెండింగ్ ఫైన్‌లు ఉంటే 90 రోజుల్లో ఫైన్ కట్టవలసిన వెబ్‌సైట్ ఇ చలాన్ పరివాహన్ gov.ఇన్ ద్వారానో ఫోన్ పే ద్వారానో తక్షణమే చెల్లించాలని అలా చెల్లించని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ప్రమాదకరంగా పడవ ప్రయాణాలు

ప్రజాశక్తి - నందిగామ : సరదాగా గడపాల్సిన పడవ ప్రయాణంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. నందిగామ నియోజకవర్గం, చందర్లపాడు మండలం రామన్నపేట వద్ద కృష్ణానదిలో రామన్నపేట - తాడువాయి మధ్య పడవ ప్రయాణాలు ప్రమాదకరంగా ఉన్నాయి. పడవ యజమాని తన స్వార్థం కోసం భద్రత లేకుండా పడవ నడుపుతున్నారు. అధికారులు పడవలపై దృష్టి పెట్టేది ఎప్పుడో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పడవలో ప్రయాణించే వారికి భద్రత నిమిత్తం సేఫ్టీ జాకెట్స్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత పడవ యాజమాన్యానిది. కాని ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి పడవ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు వీళ్లకు వర్తించవా అని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గతంలో ఎంతోమంది పడవలకు పర్మిషన్ లేకుండా నడపటం వలన ఎన్నో ప్రాణాలు నీటిలో కలిసిపోయిన సంఘటనలు ఉన్నాయి. అనుమతులు లేకుండా పడవలు తిప్పటం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ఒక్క రూపాయి అయినా ప్రభుత్వం నుండి ఇన్సూరెన్స్ వస్తుందా అని అను మానాలు వ్యక్తమవు తున్నాయి.



ప్రభుత్వ అధికారులు అనుమతులు లేకుండా నాటు పడవలు నడుపు తుంటే ఎలాంటి చర్యలు తీసుకోరా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. నాటు పడవకు కావాల్సిన ఇన్సూరెన్స్, ఫిట్నెస్ ఎటువంటి లైసెన్స్ పత్రాలు లేకుండా లాభమే ధ్యేయంగా నాటు పడవలు తిప్పుతున్నారు. అధికారులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు మేము ఆపేది లేదన్నట్లు రామన్నపేట, తాడువాయి గ్రామాల పడవ యాజమాన్యం తీరు ఉంది.

ఎటువంటి పత్రాలు పొందకుండా పడవకు మించి అధిక లోడుతో మోటార్ వాహనాలను, ప్రజలను రవాణా చేస్తున్నారు. దీనిపై జిల్లా మండలాధికారులు తక్షణమే చొరవ తీసుకుని వీరిని అరికట్టకపోతే అనేక ప్రాణాలు కృష్ణా నదిలో కలిసిపోయే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. ముందుగానే ఎటువంటి ప్రాణాపాయం జరగకముందే అధికారులు తగిన చర్యలు తీసుకుంటే మంచిదని ప్రజలు కోరుకుంటున్నారు.

రామన్నపేట నుండి తాడవాయి వరకు సుమారు అర కిలోమీటరు వరకు కృష్ణా నదిలో పడవలు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రయాణం చేస్తున్నాయి. పడవలో నిత్యం ట్రిప్‌కు 50 నుండి వందమందికి పైగా ప్రయాణాలు చేస్తుంటారు. ప్రజల వద్ద అధిక మొత్తం డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక్కొక్క రి వద్ద వంద నుండి రెండు వందల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. బైక్‌కు వంద నుండి నూట యభై, రెండు వందల రూపాయల పైబడి వసూలు చేస్తున్నారు.



విద్యార్థినికి సైకిల్ అందజేత

ప్రజాశక్తి - నందిగామ : జగ్గయ్యపేట పట్టణం పరిధిలోని బండిపాలెం గ్రామానికి చెందిన ఓ పేద విద్యార్థిని తన పాఠశాలకు వెళ్లాలంటే సుమారు మూడు కిలోమీటర్లు దూరం నడుచుకుంటూ వెళ్లేది. విషయం తెలుసుకున్న నందిగామ ఎస్ఐ అభిమన్యు విద్యార్థినికి సైకిల్ అందజేశారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా మంచి భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలని ఆ విద్యార్థిని ఆశీర్వదించారు.

నేడు నవోదయ ప్రవేశపరీక్ష

ప్రజాశక్తి - తిరువూరు : జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష తిరువూరులో శనివారం జరుగుతుంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 131 మంది, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠ శాలలో 240 మంది ఈ పరీక్షకు హాజ రవుతున్నట్లు ఎంఇఒ శ్యాంసుందర్ తెలిపారు.

నవోదయ పరీక్షకు 312 విద్యార్థులు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక బాయ్స్ హైస్కూల్లో శనివారం జరిగే నవోదయ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నవోదయ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరిటెండెంట్ ఆర్.వి.ఎస్.కృష్ణారావు శుక్రవారం తెలిపారు. మొత్తం 312 మంది విద్యార్థులు హాజరవుతున్నారని వీరికి 13 రూములు ఏర్పాటు చేశామని అన్నారు. ఉదయం 11:30 నుండి 1.30 నిమిషాల వరకు పరీక్ష ఉంటుందని పరీక్ష రాసే విద్యార్థులు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. 10:45 నుండి పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతి ఇస్తామన్నారు.



థియేటర్ వద్ద తనిఖీ చేస్తున్న అధికారులు

సినిమా హాళ్లు తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో శుక్రవారం పలు సినిమా హాల్లో నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణ, తహశీల్దారు సురేష్ తనిఖీలు చేశారు. నందిగామ పట్టణ పరిధిలోని పలు సినిమా థియేటర్లను శుక్రవారం ఆర్‌డిఒ బాలకృష్ణ, తహశీల్దార్ సురేశ్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినిమా హాలుకు సంబంధించిన అనుమతులు తదితర రికార్డులు పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరకు టికెట్లు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సినిమా థియేటర్లో సౌకర్యాలను పరిశీలించారు.